# IMMANUEL BIBLE COLLEGE

CHRISTIANPET NIDUBROLU




**ఆది. 6:5- "నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు** యెహోవా చూచి తాను భూమిమీద నరుని చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను". విత్తనములు విత్తువాడు ఉపమానమునందు భూమి అనగా హృదయము అనియు ఆదికాండములోని వాక్యభాగమునందు మనుష్యుని హృదయములోని ఆలోచన, ఊహ అంతయు కేవలము చెడ్డదని మనము చూచుచున్నాము.

దేవుడు మాట్లాడుచున్న హృదయము మానవ సహజ హృదయము శరీరమునందు రక్తమును ప్రసరింపజేయునది కాదు. కాని **ఆత్మీయమైన హృదయము నీవే.** మనుష్యునియొక్క ఆత్మీయ హృదయము తనలో ఆలోచనలు పుట్టి వాటికి కేంద్రముగా యున్నది. మరియు దేనినుండి అవి ఉద్భవించుచున్నవో అదే ఆత్మీయమైన హృదయము.

క్రింద ఇవ్వబడిన వచనములో దేవునియొక్క ఆత్మ చెప్పునదేమనగా- **యోహాను 4:24లో "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను".** లేఖనము చెప్పునదేమనగా దేవునికికూడా హృదయమున్నది. క్రింద ఇవ్వబడినన లేఖనములలో అనేకచోట్ల వాటిని చూడగలము.

**ఆది. 6:6- "తాను భూమిమీద నరుని చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను".**

**ఆది. 8:21- "ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది".**

**1సమూ. 13:14- "యెహోవా తన చిత్తానుసారమైన మనస్సుగల యొకని కనుగొనియున్నాడు. నీకు ఆజ్ఞాపించిన దానిని నీవు గైకొనకపోతివి గనుక యెహోవా తన జనులమీద అతనిని అధిపతినిగా నియమించును'.**

సాతానుకూడా ఒక ఆత్మయైయున్నాడు. దేవునియొక్క లేఖనమునుబట్టి వానికి హృదయము కూడా ఉన్నది. దానిని ఈ క్రింది లేఖనములలో చూడగలము.

**యెషయా 14:12-13- "తేజో నక్షత్రమా, వేకువ చుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టు వరకు ఎట్లు నరకబడితివి?** నేను ఆకాశమునకు ఎక్కిపోయెదను, దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తరదిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును, మేఘ మండలముమీది కెక్కుదును".

**యెహెజ్కేలు 28:14-18-** "అభిషేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి; అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతముమీద నీవుంటివి, కాలుచున్న రాళ్లమధ్యను నీవు సంచరించుచుంటివి. నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడు వరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడవుగా ఉంటివి. అయితే నీకు కలిగిన విస్తారమైన వర్తకముచేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని పాపము చేయుచు వచ్చితివి గనుక దేవుని పర్వతముమీద నీవుండకుండా నేను నిన్ను అపవిత్రపరచితిని ఆశ్రయముగా ఉన్న కెరూబూ, కాలుచున్న రాళ్ళమధ్యను నీవికను సంచరింపవు, నిన్ను నాశనము చేసితిని. నీ సౌందర్యము చూచుకొని గర్వించినవాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి గనుక నేను నిన్ను నేలను పడవేసెదను, రాజులు చూచుచుండగా నిన్ను హేళన కప్పగించెదను. నీవు అన్యాయముగా వర్తకము జరిగించి కలుగజేసికొనిన విస్తార దోషములచేత నీవు నీ పరిశుద్ధ స్థలములను చెరుపుకొంటివి గనుక నీలోనుండి నేను అగ్ని పుట్టించెదను, అది నిన్ను కాల్చివేయును, జనులందరు చూచుచుండగా దేశముమీద నిన్ను బూడిదగా చేసెదను".

## మానవుని హృదయము ఎలా ఉంటుంది?

యిర్మియా కాలంలో ప్రవక్త మనుష్యులను మార్చలేకపోయాడు. **యిర్మీయ 17:9- "హృదయము అన్నింటికంటే మోసకరంబైనది; అది ఘోరమైన వ్యాధి గలది. దానిని గ్రహింపగలవాడెవడు?".** మోసపూరితమనగా క్రూరత్వము లేక చెడిపోవుట.

మనము చేయునది, ఆలోచించునది, చెప్పునది అంతయు హృదయములోనుండియే వచ్చుచున్నది. మన అభిప్రాయాలు, ఆలోచనలు, కారణాలు మొదటగునవి.

**సామెతలు 18:21లో చెప్పబడినట్లుగా - "జీవ మరణములు నాలుక వశము, దానియందు ప్రీతి పడువారు దాని ఫలము తిందురు".**

**యాకోబు 3:8-11-** "ఏ నరుడును నాలుకను సాధుచేయనేరడు, అది మరణకరమైన విషముతో నిండినది. అది నిర్గత్వమైన దుష్టత్వమే. దీనితో తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికగా పుట్టిన మనుష్యులను శపింతుము. ఒక్క నోటినుండియే ఆశీర్వచనమును శాప వచనమును బయలు వెళ్లును; నా సహోదరులారా ఈలాగు నుండకూడదు. నీటి బుగ్గలో ఒక్క జెలనుండియే తియ్యని నీరును చేదు నీరును ఊరునా?"

మరణము జీవము యొక్క కారణములు మరియు ఆశీర్వాదము, శాపము మన హృదయములో ఏమి ఉన్నదో దానినే ఆలోచన, పలుకుట మరియు చేయుటయందు ఆచరించుచున్న కారణముగా ఏర్పడుచున్నది.

మనము రక్షణ పొందినప్పుడు దేవుని వాక్యమనే జీవమును మనయందు ఆయన ఉంచియున్నాడు. ఆయన వాక్యమును మన హృదయములలో స్థిరముగా ఉంచుకొనునప్పుడు ఆ వాక్యము చెడుతనముతోను, మోసపూరిత స్వభావముతోను సంభాషించుచున్నది. మనయొక్క హృదయము తెలుసుకొనుటకు ప్రయత్నించునప్పుడు మన హృదయములోని చెడుతనము మోసపూరిత స్వభావము మన పెదవులనుండి బయటకు వెలువడును. దీనిని దేవుడు మననుండి తీసివేసి ఆయన యొక్క వాక్యముచేత మనలను నింపి దానిని చేయుటకు ఆచరించుటకు ప్రేరేపించును.

**హెబ్రి 4:12- "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి ప్రాణాత్మలను కీళ్లను విభజించునంత మట్టుకు దూరుచు హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది'.**

అంతకుముందు మనము యిర్మియ 17:9లో చదివిన విధంగా మానవుని హృదయము బొత్తిగా చెడియున్నది.

**ఎఫెసి 4:29లో** పౌలు చెప్పుచున్నాడు- **"వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూల వచనమే పలుకుడి గాని దుర్భాష ఏదైనను మీ నోట రానియ్యకుడి"**

**ఎఫెసి 4:22- "కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని, మీ చిత్త వృత్తియందు నూతనపరచబడినవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను".**

సంభాషణ మాట్లాడుటకును మనము ఆలోచించునది శక్తిని ఇచ్చుటకు లేదా మరణము లేక జీవము మనము మాట్లాడునప్పుడు మన సంభాషణ చెడుతనమును అయోగ్యముగా మరియు చెడ్డ మాటలతో కూడినదైతే దానివలన మనకు మరణము నిర్జీవము తెచ్చును.

**మత్తయి 15:8- "ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది;** మనుష్యులు కల్పించు పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు".

**మత్తయి 15:17-19-** "నోటిలోనికి పోవునదంతయు కడుపులో పడి బహిర్భూమిలో విడువబడును గాని **నోటినుండి వచ్చునవి హృదయములోనుండి వచ్చును; ఇవే మనుష్యుని అపవిత్రపరచునని మీరు గ్రహింపరా? దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు దేవదూషణలు హృదయములోనుండియే వచ్చును.** ఇవే మనుష్యుని అపవిత్రపరచును గాని చేతులు కడుగుకొనక భోజనము చేయుట మనుష్యుని అపవిత్రపరచదని చెప్పెను".

**మత్తయి 13:15- "ఈ ప్రజలు కన్నులారా చూచి, చెవులారా విని, హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నావలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది,** వారి చెవులు వినుటకు మందములైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు గనుక మీరు వినుటమట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు, చూచుట మట్టుకు చూతురు గాని ఎంత మాత్రమును తెలిసికొనరు".

**మత్తయి 12:34- "సర్ప సంతానమా, మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా".**

**మత్తయి 12:35-** "సజ్జనుడు తన మంచి ధననిధిలోనుండి సద్విషయములను తెచ్చును; దుర్జనుడు తన చెడ్డ ధననిధిలోనుండి దుర్విషయములను తెచ్చును". రోమా 6:4- "అట్లయితే రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును".

**మత్తయి 12:36- "నేను మీతో చెప్పునదేమనగా- మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసియుండును.** నీ మాటలనుబట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు".

**మత్తయి 12:37- "నీ మాటలనుబట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు; నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదవు".**

అపొస్తలుల కార్యములలో పేతురు వాక్యములను తెలిసినవారిని వారి లోపములకు తగిన మార్పు తెచ్చేందుకు చాలా కృషి చేసారు. అపొ॥ 2:34-36- "దావీదు పరమునకు ఎక్కిపోలేదు; అయితే అతడిట్లనెను- నేను నీ శత్రువులను నీ పాదములక్రింద పాదపీఠముగా ఉంచువరకు నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నాతో చెప్పెను. మీరు సిలువ వేయబడిన యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలుసుకొనవలెనని చెప్పెను".

**అపొ॥ 2:37- "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా మేమేమి చేతుమని అపొస్తలులను అడిగిరి".** మనము వాక్యమును వినినప్పుడు ఏ అపరాధమునకైనను పశ్చాత్తాపాన్ని కలిగిస్తుంది.

**2తిమోతి 3:16-17- "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది".**

ఒకసారి వాక్యము ప్రకటింపబడినప్పుడు అది మనకు సరిచేసుకొనుటకును మార్పు పొందుటకును మరియు మనము చేయవలసిన దానికి జవాబును మారుమనసును తెస్తుంది.

**అపొ॥ 2:38- "పేతురు- మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు".**

దేనిగూర్చినైనా ఎవనిగూర్చియైనా మనము మాట్లాడినప్పుడు మన ఇంటి అవసరాల నిమిత్తము ఆహారము లేక కాఫీ అధికముగా సేవించినప్పుడు అది మంచి సంభాషణ కానట్లయితే దేవుని వాక్యానుసారముగా జీవిత క్షేమము కొరకు ప్రయోజనము కొరకు జీవమునిచ్చు దానిని మనము సంభాషణలో కలిగి లేకుంటే ఆలోచనతో మనము మాట్లాడునది మన హృదయములనుండి రాదు.

ఒక సేవకుడు మాట్లాడినప్పుడు బలిపీఠముపై దేవుని వాక్యమును ప్రసంగించినప్పుడు సద్భావము కలుగజేయు విధముగాను, వినువారి హృదయాలకు లోపములను సరిచేసుకుని మార్పునొందు విధముగాను ఉండునట్లు చూచుకొనవలెను.

కొంతమంది ప్రజలు వాక్యమును వినునప్పుడు దానిని నెదుర్కొనువారిగా సిద్ధపడుదురు. యేసు విత్తువాని ఉపమానము సంభవింపబోవు దానిని గూర్చి మత్తయి 13:20-21లో ఇలా చెప్పెను- "రాతి నేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దానినంగీకరించువాడు. అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంచెము కాలము నిలుచును గాని వాక్యము నిమిత్తము శ్రమయైనను, హింసయైనను కలుగగానే అభ్యంతరపడును".

మనము వాక్యమును వినినట్లయితే క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొను సమయమున తప్పుని సరియైన మార్పును చేసుకొనుటకు ఇష్టపడుదము.

<u>మత్తయి 7:24-27-</u> "కాబట్టి ఈ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ ఇంటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు. మరియు ఈ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ ఇంటిమీద కొట్టెను, అప్పుడది కూలబడెను. దాని పాటు గొప్పదని చెప్పెను".

ఈ వాక్యములో గమనించవలసిన విషయమేమంటే వర్షము ఇంటిపై కుమ్మరింపబడెను. వర్షము దేవుని యొక్క వాక్యమును గూర్చి మాటలాడుచున్నది. మనము గడ్డిని పోలియున్నాము. ద్వితి 32:2- "నా ఉపదేశము వానవలే కురియును నా వాక్యము మంచువలెను లేత గడ్డిమీద పడు చినుకువలెను పచ్చికమీద కురియు వర్షమువలెను ఉండును".

మనము వ్యక్తిగతముగాను, సమూహముగాను దేవునియొక్క నివసించు స్థలమైన గృహమైయున్నాము.

<u>1కొరింథి 6:19-</u> "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు". <u>**2కొరింథి 6:16- "దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు".**</u>

<u>**సామెతలు 423- "నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును, కాబట్టి అన్నింటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము".**</u>

<u>**యాకోబు 3:2- "అనేక విషయములలో మనమందరము తప్పిపోవుచున్నాము. ఎవడైనను మాటయందు తప్పనియెడల అట్టివాడు లోపము లేనివాడై తన సర్వ శరీరమును స్వాధీనమందుంచుకొన శక్తిగలవాడగును".**</u>

మనము ప్రతి ఒక్కరము దేవుని వాక్యమును విను చెవులు కలిగినవారమైతే దేవునియొక్క వాక్యము మన హృదయములో ఫలించు కొనసాగును. మరియు చెడుతనము మొదటినుండి ఉండినట్లయితే ఎవని హృదయమైతే స్వచ్ఛత, సత్యమునందు ఆత్మీయంగా ఖచ్చితమైన మనుష్యుడు పరిపూర్ణముగా ఎదుగునంత వరకు చెడుతనము వానిని నాశనము చేయుచునే ఉండును.

